మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
నవతెలంగాణ 1
సోమవారం 24 జూలై 2023

డివిజన్ సాధన కోసం గ్రామస్థాయిలో ఉద్యమాన్ని నిర్మించాలి

- జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించడం కోసం గ్రామస్థాయిలో ఉద్యమాన్ని నిర్మించాలని జేఏసీ చేర్యాల మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్ తెలిపారు. చేర్యాల మండల పరిధిలోని అర్జున్ పట్ల గ్రామంలో ఆదివారం జేఏసీ గ్రామ కమిటీని



ఎన్నుకున్నారు. గ్రామ కన్వీనర్ గా సింగపాక కనకయ్య, కో కన్వీనర్లుగా భీంరెడ్డి జగ్గారెడ్డి, పొన్నం మల్లేశం గౌడ్, ఎండి చోటమియా, కార్యదర్శిగా సింగపాక కుమార్, సహాయ కార్యదర్శిగా తాళ్లపల్లి నరసింహులు గౌడ్, తిరుచయ్య, లింగాల బాలయ్య గౌడ్, బైతి శ్రీశైలం, కోశాధికారిగా గొల్లపల్లి చంద్రమౌళి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ముజీబ్ రహీం, సింగపాక రాజు, బొడిగం రవీందర్ రెడ్డి,గొల్లపల్లి రాం చంద్రం, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,శెర్ల వెంకటయ్య, ఎస్.కనకయ్య, సింగాపక లింగం, డీ.శ్రీకాంత్, మొత్తం 20 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

దున్నపోతుకు వినతి

- వినూత్న రీతిలో గ్రామపంచాయతీ కార్మికుల నిరసన
- కళ్లకు గంతులు కట్టుకుని, ఒంటికాలిపై నిలబడి ఆందోళన















నవతెలంగాణ కొండపాక

సమస్యల పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 23వ రోజుకు చేరింది. పంచాయతీ కార్మికులు కొండపాకలో ఆదివారం దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ర్యా గల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. చట్టబద్ధమైన కోరికలతో సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గుర్తింపు కార్డులు ఇచ్చి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: ముక్కుపుటాలు అదిరిపోయే కంపు వాసన భరిస్తూ మురికి కాల్వలు శుభ్రం చేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పంచాయతీ కార్మికులు వాపోయారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 18వ రోజుకు చేరుకుంది. కార్మికులు ర్యాలీ నిర్వహించి బీఆర్ అంబెడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్మికులు మల్లేశం, కుంబా ల మాణిక్యం,పిట్ల రాములు,భిక్షపతి, మల్లయ్య, నారాయణ, కనకవ్వ, శ్యామల, రాజు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్: కనీస వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రతను కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 18వ రోజుకు చేరింది. సఫాయి కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బోటుక రాములు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మిక సమస్యలను పోరాడి సాధించుకునేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అల్వాల రమ, బ్యాగరి లచ్చయ్య, బ్యాగారి కిషన్ , ఆంజనేయులు, రవి, మాందాపురం నాగయ్య, రాజలింగు నాగరాజు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 18 రోజులుగా కొనసాగుతోంది. ఆదివారం గజ్వేల్ ఐఓసీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బాలకిషన్ సంఘీభావం తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకట చారి గజ్వేల్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు స్వామి, మహాలక్ష్మి ,యాదగిరి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరష్కరించడం లేదని కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.ఆదివారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ మాట్లాడుతూ 18 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పట్టికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు.పారిశుధ్య పనులు జరగక చెత్త, చెదారం, జంతువుల మలం,కుక్కలు చనిపోయిన శుభ్రం చేసే వారే లేక మలినాలతో గ్రామం కంపు వాసనతో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వేయి రూపాయలు పెంచామని ఇంకా ఏం పెంచుతామని ప్రభుత్వం కుంటి సాకుల తోటి దాటవేస్తూ న్యాయం చేయడం లేదన్నారు. గ్రామాలలో ప్రైవేట్ వ్యక్తులను పెట్టి పని చూపించిన వారు పూర్తిగా చేయటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి జీపీ కార్మికుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షులు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, కారోబార్ పిల్లి రవీందర్, బిల్లం బాలయ్య, కందికట్ల యాదవ్వ, నీల కలవ్వ, దేవవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి తలపెట్టిన ఈనెల 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు.

ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులు చేసిన సమ్మె 18 వ రోజుకు చేరుకున్న సందర్భంగా కార్మికుల ఉద్దేశించి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చర్చలకు పిలిచి స్పష్టమైన హామీ ఇవ్వకుండా సమ్మె విరమించాలని కోరడం సరికాదన్నారు. స్పష్టమైన హామీ ఇస్తేనే సమ్మె విరమిస్తామని తెలిపారు. సిద్దిపేట అర్బన్ జేఏసీ నాయకులు రాయ నర్సు మల్లేశం యాదగిరి నాతో పాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత 18 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, వెంటనే కార్మికు సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. ఆదివారం మనోహరాబాద్‌లో పంచాయతీ కార్మికులతో కలిసి దున్న పోతుకు వినతి పత్రాన్ని అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వీరేష్, స్వామి, అంజయ్య, మహెందర్, రమేష్, లక్ష్మి, ఎల్లం, సత్యనారాయణ, శ్రీకాంత్, ఆగమయ్య, సుశీల, బాలమణి, వెంకటేష్, చంద్రయ్య, శాంతమ్మ, పోచమ్మ, కవిత, చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తతో వైద్యరంగం మొదట ప్రారంభం

- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

'వైద్య ఆరోగ్య రంగం మొదట ఆశా కార్యకర్తతో ప్రారంభమవుతుంది. మీ పనితీరుతో ప్రజారోగ్యం బాగుంటుంది. రోగాన్ని ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తేనే నయం చేయగలుగుతాం. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా విధులు నిర్వర్తించాలి' అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆశా కార్యకర్తల నియామకాలు, అవగాహన సదస్సు నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలో అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ (ఆశా) నియమితులైన 46 మంది ఆశా వర్కర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య వృత్తిలో చేరుతున్న ఆశాలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో లీడర్లు ఆశా కార్యకర్త ఉద్యోగాలను అమ్ముకునేవారని ఆరోపించారు. అర్హులైన నిజమైన పేదలకు ఆశా ఉద్యోగాలు పారదర్శకంగా ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 835 ఆశా కార్యకర్తలు ఉన్నారని, ప్రాథమిక వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. త్వరలోనే శిక్షణ తరగతులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలకు రూ.9,900 జీతం ఫోన్ బిల్లు కలిపి ఇస్తున్నట్లు ప్రకటించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆశాలకు మూడింతలు జీతం పెంచామని గుర్తు చేశారు. సద్దితిన్న రేవు తలవాలని, పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత-వేణుగోపాల్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బసవ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నాం

టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు బలిజ సమాజాన్ని పట్టించుకోలేదని, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ బసవ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. వీరశైవ బలిజ సమాజ మహాసభ సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, వీరశైవ బలిజ సమాజ సభ్యులు హాజరయ్యారు. ఈసారి జరిగే ఎన్నికల్లో మా ఓటు హరీశ్‌రావుకే అంటూ ఏకగ్రీవ తీర్మానంగా వీరశైవలింగ బలిజ సమాజం ఉంటుందని ప్రతినబూనారు. త్వరలో సిద్దిపేటలో బసవేశ్వరుని భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. లింగ, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం, కష్టం గురించి వివరించిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడన్నారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ వీర శైవులను బీసీల్లో చేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బసవేశ్వర జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మహాసభలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, వీర శైవ ప్రతినిధులు శివప్ప, ప్రశాంత్, భద్రప్ప, అశోక్, యాదగిరి, శివకుమార్, నాగరాజు పాల్గొన్నారు.





ఆడపడుచులంతా ఆరోగ్యంగా ఉండాలి

'సిద్దిపేట కుటుంబంగా కలిసి పనిచేస్తే ఎన్నో అద్భుతాలు చేయొచ్చు. ఓట్ల కోసమో, రాజకీయం కోసమో కాదని మా ఆడపడుచులంతా ఆరోగ్యంగా ఉండాలనే తపనతో రుతుప్రేమ కార్యక్రమం చేపట్టాం' అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. రుతుప్రేమతో మహిళలకు డబ్బు ఆదా, ఆరోగ్య రక్షణ, స్వచ్ఛ సిద్దిపేట కోసం పవిత్రమైన యజ్ఞం చేస్తున్నామని చెప్పారు. ఆదివారం పట్టణంలోని 30, 31వ వార్డుల్లో రుతుప్రేమ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, యువతుల వ్యక్తిగత పరిశుభ్ర పరమైన, హానికర వ్యర్థాలు వెలువడని పరిసరాల అవగాహన సదస్సు, ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం పాలు కాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా బతికితేనే ఆరోగ్య తెలంగాణ అవుతుందని అన్నారు. చిన్నకోడూర్, సిద్దిపేట రూరల్ మండలాల మహిళలు రుతుప్రేమ కప్పులు వాడుతున్నారని, వారి తరహాలోనే మన పట్టణ మహిళలు సైతం ముందుకొచ్చి ఈ రుతుప్రేమ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివారం అయినప్పటికీ సిద్దిపేట జిల్లా పోలీసు కమిషనర్ ఐపీఎస్ శ్వేత, జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మాతోటి అక్కా, చెల్లెలు ఆరోగ్యంగా ఉండాలని ముందుకొచ్చి స్ఫూర్తిగా నిలిచారని మంత్రి కొనియాడారు. బెంగళూరు నుంచి ఇక్కడికి వచ్చి మీ ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న డాక్టర్ శాంతి సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రతి మంగళవారం ఎల్లమ్మ దేవాలయ సమీపంలోని బస్తీ దవాఖానలో జరిగే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అంతకుముందు జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమక్షంలో రుతుప్రేమపై చర్చించడం మహిళల మొదటి విజయంగా భావించాలని చెప్పారు. ఎంపీ బీబీ పాటిల్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కౌన్సిలర్ బంధారం శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

'మణిపూర్' ఘటన దుండగులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని జహీరాబాద్ డివిజన్ ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు పూలమ్మ, శ్వేత డిమాండ్ చేశారు. శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి వారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి, హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించకుండా బీజేపీ ప్రభుత్వం మౌనం వహిస్తున్నదని ఆరోపించారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం మాట్లాడక పోవడం సిగ్గు చేటన్నారు. పోలీసులు చూస్తుండగానే వారి సమక్షంలోనే మహిళలను నగ్నంగా ఊరేగించడం సభ్య సమాజం తలదించుకునే రోజు అన్నారు. ఈ సంఘటనపై చివరకు సుప్రీం కోర్టు స్పందించి.. హింస నివారించడానికి మీరు చర్యలు తీసుకుంటారా? మేము తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన దుస్థితి తలెత్తిందని విమర్శించారు. దీన్నిబట్టి చూస్తే బీజేపీ పాలిత ప్రాంతాల్లో గిరిజన మైనారిటీలకు రక్షణ ఎలా ఉందో అర్థమవుతున్నదన్నారు. ఇకనైనా ఈ ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించి.. దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం కొవ్వొత్తులు వెలగించి మౌనం పాటించారు. ఐద్వా నాయకురాలు, మీనా,రాణి భారతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ జన్మదిన పాట ఆవిష్కరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) జన్మదినం పురస్కరించుకొని ప్రముఖ గాయకుడు నల్లగొండ నరసన్నతో ప్రత్యేకంగా రూపొందించిన పాటను ఆదివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన పైన అభిమానంతో పాటను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేటీఆర్ ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గంలోని 300 మంది వికలాంగులకు మూడు కోట్ల రూపాయలతో స్కూటీలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కడుపున పుట్టిన ఆణిముత్యం కేటీఆర్ అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలోనే ఐటీ రంగాన్ని కొత్త పుంతలు అద్దుతూ, ఐటీ రంగం శరవేగంగా అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజేష్, మెరాజ్ ఖాన్, కష్ణ కాంత్, వెంకటేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలి

- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్

నవ తెలంగాణ -దౌల్తాబాద్





ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేసి వెల్ కమ్ చెబుతున్నారని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్ దాసరి ప్రశాంత్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో ప్రారంభమైన సైకిల్ యాత్ర దుబ్బాక నుండి దౌల్తాబాద్ మాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలలో సమస్యలు తెలుసుకొని ఆదివారం దౌల్తాబాద్ చేరుకుంది. అంబేద్కర్ చౌరస్తా వద్ద అరవింద్ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నదన్నారు. విద్యారంగంలో సమస్యలపై విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వం సమీక్ష చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీచర్ల కొరతతో విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారని తెలిపారు. ప్రకటించిన మెను చార్జీలు ఇప్పటివరకు కూడా జీవోను ప్రకటించకపోవడం దేనికి సంకేతమని మండిపడ్డారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో అనేక సమస్యలున్నా పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. దూర ప్రాంతంలో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో రెండు జతల యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలన్నారు. ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, కార్పొరేట్ స్కూల్లో ఫీజులు నియంత్ర చట్టం అమలు చేయాలని తెలిపారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ ఆముదాల రంజిత్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్ , సంతోష్ జిల్లా నాయకులు భరత్ ప్రశాంత్, మధు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ రాయపోల్

రాయపోల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలు, విద్యారంగ సంస్థల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర ఆదివారం రాయపోల్ మండల కేంద్రం చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మెస్ చార్జీల పెంపు స్వాగతిస్తున్నమని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలని పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేసి ప్రైవేట్, కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేసి వెల్ కమ్ చెబుతోందన్నారు. చేర్యాల మండల కేంద్రంలో ప్రారంభమైన సైకిల్ యాత్ర దౌల్తాబాద్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ లో సమస్యలు తెలుసుకొని రాయపోల్‌కు చేరుకుంది. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నదన్నారు. కనీసం అకాడమిక్ ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా విద్యారంగంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయని విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వం సమీక్ష చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గజ్వేల్ మోడల్ హబ్ వలె అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాలని, పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు తాగడానికి మంచినీరు, మూత్రశాల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఉందన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 5350 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్, ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, సంతోష్ జిల్లా నాయకులు భరత్, ప్రశాంత్,మధు ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE (MOBILE) AT: SANGA REDDY
OS.No. 253 OF 2022

Between:
Smt. Kurma Narsamma .....Plaintiff
AND
Kotha @ Kurma Pentaiah & others .....Defendants

To.
Def. No.6: Shaik Arifuddin S/o. Shaik Shahbuddin, Aged about 60 yrs. Occ: Business, R/o. H.No. 5-4-18/1, Maqdoom Nagar, Sangareddy town & District
Def. No.7: G. Ajay Kumar S/o. Sathaiah, Aged 43 yrs, R/o. 5-1-131, Sangareddy town & District.
Def. No.8: K. Krishna Goud S/o. K. Malla Goud, Aged 38 yrs, Occ: Business, R/o. 4-7-142, Sangareddy.

That the above-named Plaintiff has filed the OS. No. 253/2022 before the Hon'ble II Addl. Junior civil Judge (Mobile) Court, at: SANGAREDDY, against you and others for Partition and separate possession and Declaration. That the Hon'ble court was pleased to post the above case on 18-08-2023 for your appearance and defend the same.
Therefore, you are hereby required to appear either in person, or through your counsel, before the Hon'ble II Addl. Junior civil Judge (Mobile) Court, at: SANGAREDDY, on **18-08-2023 at 10-30 A.M.**, to defend the same. Failing which, the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)

Sd/-
CH.BHOOPATHI
Ph: 9849161436, Off: 25-32/10/A, Beside Beeramguda Kaman, R.C. Puram, (V&M), Medak Dist.
Counsels for plaintiff

మెస్‌చార్జీలు పెంపుపై హర్షం

- కాస్మోటిక్ చార్జీలు, పాకెట్ మనీ పెంచాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోని అన్ని రకాల సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీల పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ హర్షం ప్రకటించారు. ఆదివారం సంగారెడ్డిలో జరిగిన కేవీపీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెస్ చార్జీల పెంపు విద్యార్థులకు ఊరట నిస్తుందన్నారు. 3 నుండి 7 తరగతి విద్యార్థులకు రూ.950 నుండి రూ.1200, 8 నుండి 10 తరగతి విద్యార్థులకు రూ.1400, ఇంటర్ నుండి పీజీ విద్యార్థులకు రూ.1875 పెంచడం హర్షణీయమన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్లలో సర్వేలు, యాత్రలు చేపట్టామన్నారు. సమస్యలను వెలికి తీసి ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేశామని చెప్పారు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మెస్ ఛార్జీలు పెంచడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. హాస్టల్స్, గురుకులాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యార్థుల ప్రాథమిక సమస్యలు తీర్చాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు, కాలేజీ హాస్టల్లో పాకెట్ మనీ పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ సుభాష్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు దాస్ కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు బకాయిలతో సహా చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2 వేలు పెంచుతూ జీవోను విడుదల చేయడం జరిగిందని వాటిని జీవో ఇచ్చిన అప్పటినుండి వేతనాలు పెంచి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా నాయకురాలు రాజమణి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు రూ.2 వేలు పెంచుతూ 2022 మార్చి నెలలో జీవో విడుదల చేసినప్పటికీ వాటిని ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు టోకెన్ సమ్మె చేయగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యా శాఖ మంత్రి పెంచిన వేతనాలను నుండి అమలు చేస్తామని ప్రకటించడం సంతోషకరమనాష్టరు. జీవో విడుదల చేసినప్పటి నుండి బకాయితో చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను గుర్తించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో సీఐటీయూ సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శిసిహెచ్ బాల లక్ష్మి,పద్మ, అబితా బేగం, లక్ష్మీ, రాజవ్వ, కనక లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికులకు తదితరులు పాల్గొన్నారు.

టమాటలను ఎత్తుకెళ్లిన దుండగులు



నవతెలంగాణ-జహీరాబాద్

టమాటా ధర రోజురోజుకు పెరగడంతో వాటిని భద్రపరచడం వ్యాపారస్తులకు కష్టంగా మారుతున్నది. పలువురు రైతులు టమాటాల కసం ప్రత్యేకంగా రక్షణా సిబ్బందిని ఏర్పాటు చేసిన ఘటనలూ వార్తల్లో వచ్చాయి. అయినప్పటికీ పలుచోట్ల దుండగులు టామాటా బ్యాగులను ఎత్తుకెళ్లారు. ఇప్పుడు ఇలాంటి ఘటనే జహీరాబాద్‌లో జరిగింది. జహీరాబాద్ కూరగా యల మార్కెట్లోలోని కమిషన్ ఏజెంట్ జగన్నాథ్ రెడ్డి వద్దకు ఓ రైతు 13 బాక్సుల టమాటాలను విక్రయానికి తీసుకువచ్చాడు. అయితే శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగుడు హెల్మెట్, జాకెట్ ధరించి మోటార్ సైకిల్‌పై వచ్చి మూడు పెట్టెలను దొంగలించకపోయాడు. విలువ సుమారు రూ.6,500 వరకు ఉంటుందని వ్యాపారస్తులు తెలిపారు. ఈ వార్త జిల్లా వ్యాప్తంగా సంచలంగా మారింది.

మహిళా కార్మికులకు అండగా ఉంటాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలో ఇటీవల మూతపడిన ఇంపీరియల్ గార్మెంట్స్ పరిశ్రమ మహిళా కార్మికులకు ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ఈఎస్ఐ నుండి రావాల్సిన బకాయిలు త్వరితగతిన ఇప్పించేందుకు కృషి చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పరిశ్రమకు చెందిన మహిళా కార్మికులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిశ్రమ మూసివేసిన సందర్భంలోనూ ప్రతి కార్మికురాలికి మూడు లక్షల రూపాయలకు పైగా పరిహారం అందించామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ప్రభుత్వపరంగా ప్రతి సంక్షేమ పథకాన్ని వర్తింపజేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని టైలర్స్ కాలనీలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి చైర్మెన్ టీపీఆర్ ఆదివారం పర్యటి ంచారు. ఈ సందర్భంగా ప్రజలతో సమావేశమై వారి ఎదుర్కొంటున్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడీలు లేని మూలంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు చైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. అతి త్వరలో వీటి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేసి నిధు లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్టీసీ కాలనీలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, యూసుఫ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భిక్షపతికి అభినందనలు తెలిపిన అశోక్ యాదవ్



నవతెలంగాణ-న్యాల్‌కల్

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ భిక్షపతిని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో చాల్కీ గ్రామ నాయకుడు, సాయిబాబా ఫర్టిలైజర్ ప్రొపేటర్ అశోక్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టినందున శాలువా, బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దంపతులకు ఘనస్వాగతం



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దంపతులు విదేశీ పర్యటనను ముగించుకుని ఆదివారం స్వరాష్ట్రానికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నాగల్గిద్ద బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పండరి,సర్పంచ్ సంజీవ్ రెడ్డి తదితరులున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్న మద్యం పట్టివేత



నవతెలంగాణ-జహీరాబాద్

ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న టూరిస్ట్ వాహనాల్లో అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో.. శనివారం ఉదయం జహీరాబాద్ ఆర్టిఏ చెక్‌పోస్ట్ వద్ద టూరిస్ట్ వాహనాల తనిఖీ చేపట్టారు. దీంతో ఓ వాహనంలో తరలిస్తున్న 26 బాటిల్ల ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం లభించిందని ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోకి అక్రమ మద్యాన్ని తీసుకువస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా అండ్ ఫస్ట్ మెంట్ అధికారులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరోత్తంను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవలే సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వై.నరోత్తంను కోహిర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసమే బీఆర్ఎస్‌లో చేరినట్టు చెప్పారు. ఏ కార్యకర్తకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా.. తనను సంప్రదిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మనియార్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు శాలువా, పూలమాలతో ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.బాగయ్య, బిచ్చయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ అధ్యక్ష కార్యదర్శులుగా సంగ్రామ్, వెంకటేశం



నవతెలంగాణ-జహీరాబాద్

రోటరీ క్లబ్ జహీరాబాద్ 2023-24 సంవత్సరానికి అధ్యక్షులుగా సంగ్రామ్ పాటిల్, సెక్రటరీగా సి. వెంకటేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా గవర్నర్ రామప్రసాద్ తెలిపారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఎన్నికల్లో కమిటీ సభ్యులందరూ నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారన్నారు. టి. రఘునందన్‌రెడ్డి ట్రెజరర్‌గా, మ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రొటేరి యన్ డాక్టర్ ఎస్.వి. రామప్రసాద్, డిస్ట్రిక్ట్ గవర్నర్ నామినీ హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా శ్యాంరావు పాటిల్, వసంతరావు పాటిల్, బెజగం లక్ష్మణ్, సూరారం వెంకటేశంలను క్లబలో చేర్చుకున్నారు. కొత్త సభ్యులకు పి. మహిపాల్‌రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ ప్రమాణస్వీకారం చేయిం చారు. నూతన కార్యవర్గ సభ్యులు బి.సంగమేశ్వర్, నోయెలదీపక్, నాగభూషణం, జయసింహారెడ్డి, పాపిరెడ్డి, బి.రాజయ్య, వెంకటరెడ్డి, బి.సిద్దన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తుడుఏ.శ్రీనివాస్‌రెడ్డి, కేతకి సంగమేశ్వర స్వామి ఝరాసంగం దేవస్థానం చైర్మెన్ నీలా వెంకటేశంలు రోటరీ చేస్తున్న సేవ కార్యక్రమాలను మెచ్చుకొని తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రొటేరియన్లు కుటుంబ సభ్యులతో హాజరై నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధే ధ్యేయం



నవతెలంగాణ-పుల్కల్

గత 70 ఏండ్లలో జరగని అభివృద్ధి పనులను.. కేవలం తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూయిం చిందని పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజా సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా తమ అధినేత, సీఎం కేసీఆర్ ముందుకు సాగు తున్నారన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు. ఈ సంక్షేమ పథకాల తోనే రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడు తుం దని ధీమా వ్యక్తం చేశారు. అందోల్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడుతుందన్నారు.

కూలిన ఇండ్లను పరిశీలించిన సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని మల్క్యాపూర్‌లో వర్షాలకు కూలిన ఇండ్లను గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆదివారం పరిశీలించారు. కూలిన ఇండ్లకు ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం తరపున నష్ట పరిహారం వచ్చే విధంగా చూస్తానని బాధితులు నీరుడు రాణి , నిరుడి యాదమ్మలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు నివాసం ఉండొద్దని.. అలాంటి వారి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, మహేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చెరకు రైతులను మభ్యపెడుతోంది




నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికార పార్టీ నాయకులు చెరకు రైతులకు మాయమాటలు చెప్పి మభ్యపెడు తున్నారని చెరకు రైతు నాయకులు, కొండల్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు శుక్రవారం రోజున ట్రైడెంట్ పరిశ్రమ ఆవరణలో విలేకరుల సమావేశం పెడతానని ప్రకటించి గుట్టుచప్పుడు కాకుండా సమావేశాన్ని స్థానిక సీడీసీ కార్యాలయంలో నిర్వహించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతులు, పరిశ్రమ కార్మికులు ఏమైనా గుండాలా?.. పోలీసుల ఆధీనంలో విలేకరుల సమావేశం ఎందుకు నిర్వహించారన్నారు. నాయకుల విధానం చూస్తుంటే రైతులను మభ్యపెడుతున్నట్టు అనిపిస్తున్నదన్నారు. తక్షణమే చక్కెర పరిశ్రమలో క్రషింగ్‌ను ప్రారంభించేందుకు మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంకా రైతులకు రూ.13 కోట్ల చిల్లర డబ్బులు ట్రైడెంట్ యజమాన్యం బాకీ ఉన్నదని.. కానీ రూ.12 కోట్లు మాత్రమే ఉన్నదని పాలకులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. ఈ విషయమై స్పష్టమైన హామీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేరకు రైతుల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్లారెడ్డి, జనార్దన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ వైపు..

సీఎం కుటుంబం చూపు

- చకచకా మారిపోతున్న జహీరాబాద్ రాజకీయాలు
- ప్రతిపక్షం లేకుండా చేసిన అధికార పక్షం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల్లో ఏ ఒక్క అభ్యర్థి లేకుండా చేస్తామని గతంలో బహిరంగంగా ప్రకటించి.. అందుకు తగ్గట్టు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. అందులో భాగంగా ముఖ్యమైన నాయకులందరినీ బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతిపక్ష పార్టీలో కీలకంగా ఉన్న నాయకులందరితో చర్చలు జరిపి.. బీఆర్ఎస్ కండువా కప్పుతున్నారు. ఇప్పటికే మాజీ టీపీసీసీ నాయకులు వై నరోత్తం ముఖ్యమంత్రి సమక్షంలోపార్టీలో చేరిన విషయం తెలిసిందే. సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు ప్రస్తుతం వివిధ మండలాల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు బీఆర్ఎస్ నాయకులతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది.

కోహిర్ మండలానికి చెందిన కీలక నాయకుడు, జిల్లాస్థాయి ప్రజాప్రతినిధి కూడా బీఆర్ఎస్ నాయకులతో టచ్‌లో ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్టు సమాచారం. ఝరాసంగం మండలానికి చెందిన మాజీ జడ్పీ చైర్మెన్ కుటుంబ సభ్యులు కూడా బీఆర్ఎస్‌లో చేరేందుకు మంత్రి సమక్షంలో చర్చలు జరిగినట్టు పుకార్లు షికార్లు కొడుతున్నాయి. న్యాల్కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని కీలక నాయకులు సైతం మంత్రి హరీశ్‌రావుతో టచ్‌లో ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మొగుడంపల్లి మండలంలో ఎస్టీల జనాభా ఎక్కువగా ఉన్నందున ఆ మండలానికి చెందిన గిరిజన కీలక నాయకుడిని మంత్రి హరీశ్ రావు తన వద్దకు పిలుచుకొని నామినేటెడ్ పోస్టులు కేటాయించారు. స్థానిక నాయకుల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ అధిష్టానం గ్రామీణ స్థాయి నాయకు లకు సైతం టచ్‌లో ఉన్నట్లు తెలు స్తోంది. జహీరాబాద్, నారా యణఖేడ్ నియోజకవర్గాల్లో అధికార పార్టీలో ఏ విధమైన గ్రూపులు లేకుండా సమన్వయ పరచడం లో మంత్రి హరీశ్ రావు కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర ప్రతిపక్ష నాయకులకు లభించని ముఖ్యమంత్రి అపాయిం ట్‌మెంట్ జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులకు నేరుగా లభిస్తుందంటే.. ఈ నియోజకవర్గానికి చెందిన ప్రతిపక్ష నాయకుల పై ఏ స్థాయి దృష్టి పెట్టారు ఇట్టే అర్థమవుతుంది.

జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు టికెట్ ఆశిస్తున్న నరోత్తం, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్‌లు కూడా బీఆర్ఎస్‌లో చేరడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇది ఇలా ఉండగా ఈ నియోజకవర్గంలో మైనార్టీలు అధికంగా ఉన్నందున మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ తనయుడిని రాష్ట్ర పరిశ్రమల డెవలప్మెంట్ చైర్మెన్‌గా నియమించి మైనార్టీ వర్గాల మన్ననలు పొందేందుకు కృషి చేశారన్న ప్రచారం జరుగుతోంది. ఆందోల్ నియోజకవర్గంలోని మరో నాయకుడికి గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా నియమించి అక్కడ కూడా ఓటు బ్యాంకును కాపాడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కుటుంబం నుంచి ఎవరో ఒకరు జహీరాబాద్ నుండి పోటీ చేస్తారన్న ముమ్మర ప్రచారం కొనసాగుతోంది. ఇందుకోసం ఆ పార్లమెంటు పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రణాళిక రచిస్తున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ప్రతిపక్షం లేకుండా చేయాలన్నదే వారి లక్ష్యంగా పెట్టుకొని మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవితలు ఈ జిల్లాలో ఉన్న నాయకులతో సమన్వయాన్ని పెంచుకుంటూ పార్టీ సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు తెలుస్తోంది. నాయకులు మారినంత మాత్రాన ఓట్లు మారుతాయా అని పలువురు తెలుపుతున్నప్పటికీ.. ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు వారి సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం ఎవరు కూడా అందుబాటులో లేకపోవడంతో చివరికి గ్రామీణ స్థాయి కార్యకర్తలు సైతం బీఆర్ఎస్ నాయకుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రతిపక్ష నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికే ఆయా మండలాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటిసిలు, ఎంపీపీలు త్వరలోనే అధికార పార్టీలో చేరుతారన్న వార్తలు గుప్పుమంటున్నాయి. రానున్న రోజుల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి ఎవరు ఎక్కడికి వెళ్తారో.. ఎన్ని కండువాలు మార్చుకుంటారో వేచి చూడాల్సిందే.



సింగూరు ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి

నవతెలంగాణ-పుల్కల్

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సింగూరు ప్రాజెక్ట్ జలకళను సంతరించుకున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్దదైన ఈ ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో.. స్థానికులే కాకుండా పర్యాటకులు అధిక సంఖ్యలో ప్రాజెక్ట్‌ను చూసేందుకు వస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి కూడా పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుండడంతో ప్రాజెక్టు పరిసర కిక్కిరిసిపోయాయి. అంతేకాకుండా ప్రాజెక్టు వద్ద ఉన్న చిరు వ్యాపారులు చేపలు చికెన్ మటన్ తదితర వంటకాలతో దుకాణదారులు వచ్చిన పర్యటకులకు రెట్టింపులకు విక్రయించి అధిక సొమ్మును విచ్చలవిడిగా దోచుకుంటున్నారు ప్రజల తాకిడి ఎక్కువగా ఉండడంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు పైభాగాన పోవడానికి అనుమతి లేదంటూ భారీ కేడ్లు ఏర్పాటు చేశారు, దీంతో ప్రాజెక్టును చూసేందుకు వచ్చిన పర్యాటకులు నిరాశగా వెనుదిరుగుతున్నారు. ప్రాజెక్ట్ దిగువ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చిన్న చిన్న దుకాణాల్లో చేపల ఫ్రై, మటన్ ఫ్రై లాంటి వంటలను రుచి చూసి ఇంటికి తిరుగుత పయాణమవుతున్నారు. కాగా ఇదే అదునుగా కొందరు అమాంతం ధరలను రెట్టింపు చేసి విక్రయిస్తున్నారని పలు ఆరోపణలు వస్తున్నాయి.

ఉస్మాన్‌నగర్ రహదారుల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ పరిధిలో నెలకొన్న రహదారుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'ప్రజలతో ముఖాముఖి' సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపాల్టీ రోజు రోజుకి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. సీఎం కేసీఆర్ మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.55 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు గుర్తు చేశారు. ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రధానంగా గోపనపల్లి నుండి ఉస్మాన్ నగర్, తెల్లాపూర్ నుండి ఉస్మాన్ నగర్ వరకు గల ప్రధాన రహదారుల పునరుద్ధరణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు లచ్చిరామ్ నాయక్, చిట్టి ఉమేష్, శ్రీశైలం, కొల్లా రు సిఐ సంజయ్, నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమైన గండిగూడెం మత్స్యకారులు



నవతెలంగాణ-అమీన్‌పూర్

కలుషిత జలాలతో నష్టపోయిన గండిగూడెం మత్స్యకారులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని పటాన్చెరు శాసన సభ్యుడు మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సందర్భంగా అమీన్‌పూర్ మండలం గండిగూడెం గ్రామ చెరువులో వివిధ పరిశ్రమలకు సంబంధించిన కలుషిత జలాలు చెరువులో కలిసి భారీ స్థాయిలో మత్స్య సంపద మృత్యువాత పడింది. ఈ నేపథ్యంలో తమను ఆదుకోవాలంటూ చెరువుకు సంబంధించిన మత్స్యకారులు ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గతంలోనూ కలుషిత జలాల మూలంగా నష్టపోయిన మత్స్యకారులను ప్రభుత్వపరంగా ఆదుకోవడంతో పాటు కలుషిత జలాలకు కారణమైన పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి కోటి రూపాయలకు పైగా నష్టపరిహారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కలుషిత జలాలు చెరువులో కలవకుండా పరిశ్రమల్లో విధిగా కలుషిత జలాల శుద్ధికరణ ప్లాట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడంతోపాటు, పరిశ్రమలకు ప్రభుత్వపరంగా నోటీసులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల మెస్ ఛార్జీల పెంపు హర్షణీయం

- కాస్మోటిక్ చార్జీలు, పాకెట్ మనీ కూడా పెంచాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో అన్ని రకాల సంక్షేమ హాస్టల్ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ ఛార్జీల పెంచుతున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) హర్షం వ్యక్తం చేస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. సంగారెడ్డిలో ఆదివారం జరిగిన కేవీపీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ గురుకులాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు ఒక ఊరట నిస్తుందన్నారు. 3 నుండి 7 తరగతి విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1200కు, 8 నుండి 10 తరగతి విద్యార్థులకు రూ.1400, ఇంటర్ నుండి పీజీ విద్యార్థులకు రూ.1875కి పెంచడం హర్షనీయమన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్లలో సర్వేలు, యాత్రలు చేపట్టామని.. సమస్యలను వెలికి తీసి ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేశా మన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మెస్ ఛార్జీలు పెంచడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. హాస్టల్ గురుకులాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యార్థుల ప్రాథమిక సమస్యలు తీర్చాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు, కాలేజీ హాస్టల్లో పాకెట్ మనీ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ ,జిల్లా కమిటీ సభ్యులు దాస్, కొత్తపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థి దశనుండే క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ద్వితీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుపై చూపిన శ్రద్ధ క్రీడలపై కనపరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్రీడారం గంలో భారతీయుల పాత్ర అతి తక్కువగా ఉన్నదన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో మినీ స్టేడియాలతో పాటు క్రీడా పోటీలను ఏర్పాటు చేస్తూ క్రీడారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ ఆస్పత్రిలో దోపిడీని అరికట్టాలన్నారు. సంగారెడ్డిలోని స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రిలో తాగడానికి కూడా మంచినీళ్ల లేకపోవడంతో ప్రజలు అనేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదల పొట్టలు కొట్టి విపరీతంగా డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఒక్క ఎంఆర్ఐ స్కానింగ్‌కి రూ.8000 నుంచి 10,000 తీసుకుంటున్నారని ఆరోపించారు. జ్వరం వచ్చిందని హాస్పిటల్‌కి వెళ్తే కనీసం ఇరవై వేల రూపాయలు పెట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెస్టులకు పదివేల రూపాయలు దాకా హాస్పిటల్ వాళ్ల ప్రజల నుంచి దోచుకుంటున్నారన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు చేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీని వాస్, మహేష్, బాలరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణ యాత్ర'ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణ కోసం జహీరాబాద్‌లో ఈ నెల 25, 26 తేదీల్లో చేపట్టనున్న సైకిల్ యాత్రను దిగ్విజయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గల్లంపల్లి రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సంక్షేమ గురుకులాల, హాస్టల్ విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీ సంక్షేమ హాస్టల్, కళాశాల హాస్టల్స్‌లకు, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనంలోని కొనసాగుతున్నాయన్నారు. దీంతో తరగతి గదులు సరిపోక, మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచకపోవడంతో.. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే కాస్మోటిక్ చార్జీలతో సబ్బులు, సరుకులు కొనే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం బాయ్స్‌కు రూ.62, గర్ల్స్‌కు వంద రూపాయలు ఇస్తున్నారన్నారు. ఇవి ఏమాత్రం సరిపోవడంలేదని.. రూ.250కి కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. ఈ సమస్యల పరిష్కారంతో పాటు.. సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణకు నిర్వహించ తలపెట్టిన సైకిల్ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయకులు చంద్ర వర్ధన్, హరీష్, విష్ణు, అతిక్ పాషా, ప్రసాద్,రఘు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం పూర్తికాకుండానే మరుగున పడుతున్న 'డబుల్' ఇండ్లు



నవతెలంగాణ-పటాన్‌చెరు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తికాకుండానే మరుగున పడుతున్నాయని పటాన్‌చెరు మాజీ జెడ్పిటిసి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. పటాన్‌చెరు మండలంలోని చిట్కుల్‌లో గల డబుల్ బెడ్రూం ఇండ్లను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. 9 సంవత్సరాల కాలం గడుస్తున్న అధికార పార్టీ నిర్లక్ష్యంతో డబుల్ బెడ్రూం పూర్తి కాలేకపోయాయరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పటాన్‌చెరు నియోజకవర్గానికి వచ్చి ప్రగల్భాలు పలికి తూతూ మంత్రంగా డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించారని విమర్శించారు. ఎన్నికల సమయం దగ్గర పడిందని ఎమ్మెల్యే ప్రచారానికే పరిమితం అయ్యారని విమర్శించారు. దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు అంటు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని.. వాటిని మానుకొని డబుల్ బెడ్రూం ఇండ్ల విషయం పై దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా నియోజకవర్గంలో ఉన్న పూర్తి అయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించి పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో పేదవాడి పక్షాన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్,భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 2 అసెంబ్లీ, 1 ఎంపీ స్థానాలను ముదిరాజులకు కేటాయించాలి



నవతెలంగాణజోగిపేట

జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాలతోపాటు ఒక ఎంపీ స్థానాన్ని ముదిరాజ్ కులస్తులకు కేటాయించాలని అందోలు నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ కన్వీనర్ డిబి. నాగ భూషణం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జోపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ముదిరాజులు కూడా భాగస్వాములై ఉద్యమ నేత కేసీఆర్ పిలుపుమేరకు ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. జిల్లాలో ముదిరాజ్ కులస్తులు అధిక శాతంగా ఉన్నా.. రాజకీయంగా మాత్రం సరైన అవకాశాలు రావడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ ఒక్క స్థానంలో కూడా ముదిరాజ్ కులానికి చెందిన ఎమ్మెల్యే లేక పోవడం బాధాకరం అన్నారు. 2023-24లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 2 అసెంబ్లీ స్థానాలను ముదిరాజులకు బీఆర్ఎస్ పార్టీ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది ముదిరాజులు ఉన్నప్పటికీ 119 అసెంబ్లీ స్థానాలలో కేవలం ఒక్కరే ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్ మాత్రమే ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ముదిరాజులను కేవలం ఓట్ల కోసమే వాడుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 2 ఎమ్మెల్యేలు, ఒక ఎంపి స్థానాన్ని ముదిరాజులకు కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. ముదిరాజులు కూడా ఐక్యంగా ఉండి మన కులానికి చెందిన వారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నామినేటెడ్ కార్పోరేషన్ పదవులను కూడా ముదిరాజులకు కేటాయించాల న్నారు. ముదిరాజు లను బీసీ డి నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చేందుకు ప్రభు త్వం చర్యలు తీసుకోవాలన్నారు. విస్మరణకు గురవు తున్న ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల న్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరువు స్థానాలను ముదిరాజులకు కేటాం ఖిస్తే ఖచ్చితంగా ముదిరాజ్‌లు కూడా తమ సమస్యలను చెప్పుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నాయకులుప్రకాష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని మెదక్, సంగారెడ్డి జిల్లాల ఈ పంచాయతీ కంప్యూటర్ల అధ్యక్షులు నామ లక్ష్మణ్ సాయిబాబా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతిని ఆయన నివాసంలో కలిసి.. శాలువాతో సన్మానించి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా మఠం భిక్షపతి మాట్లాడుతూ.. అతి త్వరలోనే మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవితతో చర్చించి ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, మానిక్ గౌండ, తుకారం తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్ పాటిల్ మనుమరాలి ఫంక్షన్‌కు హాజరైన దామోదర్ రాజనరసింహా



నవతెలంగాణ-రేగోడు

మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సీనియర్ మండల నాయకులు రాజేంద్ర పటేల్ మనమరాలి ఫంక్షన్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రేగోడు మండలంతో పాటు వట్టిపల్లి, అల్లాదుర్గం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇతర పార్టీలకు చెందిన పలువురు దామోదర్ రాజనర్సింహతో ఆప్యాయంగా మాట్లాడారు. దీంతో త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా ఉండొచ్చని గుసగుసలు వినబడుతున్నాయి.



మణిపూర్ ఘటన దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కంగ్టి

యావత్ భారతదేశ ప్రజలు తలదించుకనేలా జరిగిన మణిపూర్ సంఘటన దుండగులను శిక్షించి.. బహిరంగంగా ఉరితీయాలని కంగ్టి మండల దళిత నాయకులు, క్రిష్టియన్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సుభాస్ చంద్రబోస్ చౌరసాలో ఆదివారం ధర్నా నిర్వహించి మాట్లాడారు. దేశ ప్రజల రక్షణకు సరిహద్దులో పనిచేస్తున్న జవాన్ భార్య అని కూడ చూడకుండా నగ్న ప్రదర్శన చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. దీని వెనక ఉన్న బీజేపీ ప్రభుత్వ అరాచకాలను ఆపాలన్నారు. ఈ నిరసనలో నాయకులు పాస్టర్లు డేవిడ్, జాన్సన్, దళిత నాయకులు విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, లక్ష్మన్, కూలి ఏషప్ప,హన్మంతు,బీయస్పి నాయకులు మేత్రి సాయిలు, రాజు, సుమంత్,టిఆర్ యస్ నాయకులు ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విస్మరణకు గురవుతున్న ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్య కల్పించాలని ముదిరాజ్ సంఘం నాయకులు నారాయణ డిమాండ్ చేశారు. జహీరాబాద్‌లోని శాంతినగర్ కార్యాలయంలో నియోజకవర్గం సభ్యులు సత్యం ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జహీరాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ ముదిరాజ్ టౌన్, మధుసూదకర్, చెంగల్ రాజా శేఖర్, బిచ్చన్న ఎల్గొయి, ప్రభాకర్ కోహిర్, రవి ముదిరాజ్, అర్జున్, లింగమయ్య, నరేష్,ప్రవీణ్, సిద్ధప్ప, విటల్, కృష్ణ, శ్రీనివాస్, విఠల్, సాయి, జెగ్గు, పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్

టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవ్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్, పి.సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో కంగ్టి మండలంలోని తడ్కాల్ గ్రామానికి చెందిన యువకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 1500 వందల మంది నిరుద్యోగులకు సంజీవరెడ్డి ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో దారం శంకర్, మున్సిపాల్టీ కాన్సిలర్ డీసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేకర్ రెడ్డి, కంగ్టి మాజీ ఎంపీపీ షాదుల్ల, కాషామియా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్యాలవరం రోడ్డుకు మరమ్మత్తులు

నవతెలంగాణ-ఝరాసంగం

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో రోడ్లన్నీ చిత్త డిగా మారి గుంతలుగా ఏర్పడి ప్రయా ణికులకు ఇబ్బందిగా మారాయి. మం డల పరిధి లోని బొప్పన్‌పల్లి గ్రామంలో ప్యాలవరం గ్రామానికి వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడ డంతో.. గ్రామ యువ నాయకులు రాజు ఆధ్వర్యంలో ఎర్రమట్టి వేసి జెసిబి సాయంతో గుంతలను ఆదివారం పూడ్చారు. దీంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



నామకరణ మహెూత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన ఇటిక్యాల కాశీనాథ్ మనావడి నామకరణ మహెూత్సవం కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ నియో జికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, మాజీ జెడ్పీటీసీ చందర్ నాయక్, రూప్సింగ్,సర్దార్ నాయక్,గుత్తి రమేశ్, జగనాథ్ పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

యాసంగిలో నష్టపోయిన పంటకు ఇంకా అందని నష్టపరిహారం



నవతెలంగాణ-సిద్దిపేట

వడగళ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం ప్రకటించిన ప్రభు త్వం మళ్లీ వరి వేసుకునే సమయానికి కూడా అందిం చకపోవడం సిగ్గుమాలిన చర్య అని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మెన్ డాక్టర్ సూర్య వర్మ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఐదు లక్షల ఎకరాల్లలో పంట నష్టం వాటిల్ల ందని రైతు సంఘాలు అంచనా వేశాయని, వ్యవసాయ శాఖ మాత్రమ 2.28 లక్షల ఎకరాల్లలో నష్టం వాటిల్లందని అంచనా వేసి, చివరకు 1.51 లక్షల ఎకరాల్లలో పంట నష్టానికి సంబంధించి రైతులకు పరిహారం ప్రకటించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని కోరారు.

ప్రతీ ఆదివారం పారిశుధ్యానికి పది నిమిషాలు





నవతెలంగాణ-నిజాంపేట

ప్రతీ ఆదివారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా నార్లాపూర్ గ్రామంలో పారిశుధ్య పనులను ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం 10 నిమిషాల పాటు ఇంటిలో ఉన్న కూలర్ డ్రం, ఇంటి పరిసరాలలో ఉన్న పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, ఇనుప వస్తువులు కొబ్బరి చిప్పలు, మట్టి పాత్రలలో నిలిచి ఉన్న వర్షపు నీటిని తొలగించాలన్నారు. తద్వారా దోమల లార్వా పెరుగుదలని అరికట్టి దోమలను నిర్మూలించవచ్చన్నారు. దీంతో దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, వంటి జ్వరాలు రాకుండా అరికట్టవచ్చు అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ సర్పంచ్ అమర సేనరెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నందిగామ, సెక్రెటరీ హరీఫ్ హుస్సేన్, ఆశ వర్కర్ గౌరీ, అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైడే ను పాటించాలని మండల కేంద్రమైన కొల్చారం గ్రామ సర్పంచ్ కరెంటు ఉమా రాజాగౌడ్ అన్నారు. ఆదివారం ఆమె జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఆదేశాల మేరకు గ్రామంలో వీదులగుండా పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఇళ్లలో నీటిని నిల్వ ఉంచుకోరాదని, వారానికి ఒకసారి డ్రైడే పాటించి లార్వా పెరగకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ వడ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో ముదిరాజ్ మండలాధ్యక్షుడు మృతి

- నివాళ్లర్పించిన టీడీపీ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం ముదిరాజ్



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రమైన చిలిపిచేడ్ గ్రామానికి చెందిన మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గొట్టం దశరథ(52) శనివారం సాయంత్రం పొలం వద్ద గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశం, ముదిరాజ్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు ముదిరాజ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ హన్మంతు వెంకట రమణ ముదిరాజ్‌లు చిలిపిచేడ్‌లోని దశరథ్ ఇంటి వద్దకు వచ్చి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, ఆర్థికసాయం కింద రూ.10వేలు అందజేశారు. వారితోపాటు కాసాని వీరేశం, రాజు, వెంటక రమణ, టీడీపీ నాయకులు భూమేష్, నర్సింలు, వీరేశం అప్పా, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాంల నిర్మాణం.. అద్భుత సృష్టి



నవతెలంగాణ-కొల్చారం

చెక్ డ్యాంల నిర్మాణం ఓ అద్భుతమైన సృష్టి అని.. దీంతో రైతులు ఎమ్మెల్యే మదన్ రెడ్డికి రుణపడి ఉంటారని బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో విద్య, వైద్యం, సాగునీటికి ప్రాధాన్యతనచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఎప్పటికీ రుణప డి ఉంటారని తెలిపారు. నాడు ఆంధ్ర పాలనలో ఆలోచన విధానం సరిగ్గా లేకపోవడంతో సాగునీరు లేక వ్యవసాయ భూములను బీడు భూములుగా మారాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాగునీటి రంగాన్ని ముందుకు తీసుకు పోయారన్నారు. దీంతో సీఎం కేసీఆర్ కు సన్నిహితంగా ఉన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ఎన్నో గ్రామాలకు సాగునీరు అందే విధంగా మంజీరా పై కోట్ల రూపాయలతో చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా ఏళ్ల కాలంగా పడావుగా ఉన్న భూములు నేడు పచ్చని పంటలతో సస్యశ్యామలమయ్యాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చెక్ డ్యాములు నిండుకుండలా మారాయని దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

పదోన్నతి పొందని ఎస్సైకి సన్మానం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల ఎస్సై ప్రకాష్ గౌడ్‌కు సీఐగా ప్రమోషన్ వచ్చినందున టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, పలువురు నేతలు ఆదివారం పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రకాష్ గౌడ్‌ను శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైలారం రామచంద్రం, కొలుపుల స్వామి, పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ రఘు రాములు, సిద్ధిరాములు, మెడికల్ రాజు, గాలి శ్రీనివాస్, ఆంజనేయులు, ఎరుకలి లక్ష్మణ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలో ప్రతీ మాదిగ గడప భాగమవ్వాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రతీ మాదిగ గడప నుంచి హాజరై.. ఉద్యమంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ అన్నారు. ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని.. ఉద్యమం చివరి దశలో ఉన్నందున మాదిగల ఆత్మగౌరవ ఆకాంక్షను కేంద్రప్రభుత్వానికి బలంగా వినిపించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ప్రతీ ఒక్కరు కంకణబద్దులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అబ్రహాం మాదిగ, ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ మాతంగి చిరంజీవి మాదిగ, ఎమ్మెస్పీ జహీరాబాద్ కన్వీనర్ జయరాజ్ మాదిగ, ఎమ్మార్పియస్ మండల నాయకులు ఉల్లాస్, నర్సిములు, సుకుమార్, బబ్లూ, కిట్టు, మనోజ్, జనార్ధన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

వర్షాకాలంలో వ్యవసాయ బోర్ల వద్ద రైతులు, గ్రామాల్లోని ప్రజలు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని మనోహరాబాద్ ఏఈ కృష్ణ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో వ్యవసాయ బోర్ల వద్ద విద్యుత్ కనెక్షన్‌లు కానీ సమస్యలను రైతులు స్వయంగా చేసుకోవద్దని సూచించారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా సంబంధిత విద్యుత్ అధికారులు లైన్‌ఇన్స్‌పెక్టర్, లైన్ మెన్‌లకు సమాచారాన్ని అందించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇనుప స్తంబాలుంటే వాటిని తాకవద్దని సూచించారు. వ్యవసాయ బోర్ల వద్ద రైతులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

వట్‌పల్లి డిప్యూటీ తహసిల్దార్ బదిలీ

నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి డిప్యూటీ తాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ అదనపు బాధ్యతలతో ఇన్చార్జి తహసీల్దారుగా కొనసాగుతున్న శంభిరెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయినట్టు సమాచారం. సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ నరేందర్ వట్‌పల్లి డిప్యూటీ తాసిల్దారుగా బదిలీపై రానున్నట్లు చర్చ జరుగుతున్నది.



గ్రామస్వచ్ఛతే లక్ష్యం

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా యువత గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ గత 275 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. 275వ వారం స్వచ్ఛభారత్‌లో బాగంగా గ్రామంలోని ఒకటవ వార్డులో చేపట్టారు. వార్డులో పెరిగిని పిచ్చి మొక్కలను గడ్డిని, అలాగే ప్లాస్టిక్ కవర్లను శుభ్రం చేసి డంపు యార్డుకు తరలించారు. వర్షాకాలం కావడంతో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నేచర్ ఐకాన్ యూత్‌తో పాటు వారికి చిన్నారులు సైతం సహకరిస్తూ అందరికి ఆదర్వంగా నిలుస్తున్నారు.

టేక్మాల్ చేరిన ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర



నవతెలంగాణ-టేక్మాల్

విద్యా అభివృద్ధికై ఉద్యమాలను నిర్మిద్దాం.. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ఆదివారానికి టేక్మాల్ మండలం చేరుకున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండలంలో హాస్టల్ విద్యార్థులతో సమస్యల గురించి తెల్సుకుని.. అనంతరం ఆయన మాట్లాడారు. కేజీబీవి హాస్టల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్ కిట్స్ రాలేదన్నారు. దొడ్డు బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి సన్నబియ్యం అని చెప్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆరోపించారు. స్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నోట్‌బుక్స్, దుప్పట్లు ప్లేట్లు, పెట్టెలు, దుస్తువులు రాలేదన్నారు. ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్నం భోజనం కరువైందన్నారు. కార్మికులకు వేతనాలు విడుదల చేయకపోవడంతో వంట చేయడం లేదన్నారు. జిల్లాలో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే ఖాళీగా ఉన్న టీచర్స్, లెక్చర్స్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసమే మెదక్ జిల్లా కమిటీ సంఘర్షణ సైకిల్ యాత్రను ప్రారంభించి ందని.. 27వ తేదీన మెదక్‌లో ఈ యాత్ర ముగింపు కార్యక్ర మం వుంటుందన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్ పాల్గొన్నారు.

బోగస్ ఓట్ల పై అధికారులు దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-చేగుంట

ఓటరు జాబితాలో బోగస్ ఓట్లకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని.. బోగస్ ఓట్లను ఏరి వేయాలని టీడీపీ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లెందుల రమేష్ అన్నారు. ఆదివారం ఆయన చేగుంటలో విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో చాలావరకు బోగస్ ఓటర్లు ఉన్నారని, అధికారులు ప్రత్యేక చొరవ చూపి వారందరినీ జాబితా నుంచి తొలగించాలన్నారు. చనిపోయిన వారి, రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్న వారందరినీ తక్షణమే తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇల్లు మారిన వారిని జాబితాలో సరిచేయాలన్నారు. జిల్లాలోని చాలా పోలింగ్ కేంద్రాల్లో కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లో లేకుండా.. ఒక్కొక్కరి ఒక ఒక చోట ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే సరిచేసి ఒకే పోలింగ్ బూత్ లో కుటుంబ సభ్యులందరి ఓట్లు ఉండేలా అధికారులు కృషి చేయాల న్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఇంటింటి సర్వేను బూత్ స్థాయి అధికారులు పక్కాగా నిర్వహిం చాలన్నారు. ఎన్నికలలో ఒక వ్యక్తి రెండు మూడు చోట్ల ఓట్లు వేస్తున్నాడని, ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరికి తమ తమ ఆధార్ కార్డు నెంబర్ను జతచేయాలని, ఒక్కరికి ఒకే ఓటు హక్కు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మరోమారు బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు



నవతెలంగాణ-చేగుంట

రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజల ముందుకు వెళ్తున్నదని.. కాబట్టి బీఆర్ఎస్‌కే ప్రజలు మద్దతు పలికి మరోసారి గెలిపిస్తారని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని ఇబ్రహీం పూర్ గ్రామానికి చెందిన కావేరి ఇటీవలే మృతి చెందగా.. మృతురాలి కుటుంబాన్ని ఆదివారం పరామ ర్శించారు. తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింలు, చండి లక్ష్మణ్, వార్డ్ మెంబర్ అశోక్, ఎగ్గడి శేఖర్, దౌల్తాబాద్ మండల టిఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అందే చింటూ, రాయపోల్ మండల మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఊషనగల స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి



నవతెలంగాణ-చేగుంట

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి డాక్టర్లు మంచి పేరు సంపాదించాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో గాలి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఎస్ఆర్‌కె ప్రయివేటు ఆసుపత్రిని శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల అందరికీ అందుబాటులో ఉండి వైద్యం అందించాలని, డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి, మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మెడికల్ రాజు, మెడకల్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, ఇబ్రహీంపూర్ పీఏసీఎస్ మాజీ సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డిపాల్గొన్నారు.

ముదిరాజులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి



నవతెలంగాణ-జిన్నారం

ఉమ్మడి మెదక్ జిల్లాలో ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించి ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే సీట్లను బీఆర్ఎస్ పార్టీ కేటాయించాలని.. పటాన్చెరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా నూతన మత్స్య శాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిన్నారం మండలం కేంద్రంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ముదిరాజ్ మహాసభ జిన్నారం శాఖ సమావేశం నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు ప్రధానంగా ముదిరాజ్ సామాజిక వర్గ నేత నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామని మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు కొడకంచి వెంకటేష్ , నల్తూరు పర్వతాలు, ఉపాధ్యక్షులు బిక్షపతి, జిన్నారం మత్స్య శాఖ అధ్యక్షులు మున్ని నర్సింలు, జిన్నారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావలి శేఖర్, మాజీ అధ్యక్షులు నీలం సత్యనారాయణ, వావిలాల మత్స్య శాఖ అధ్యక్షులు రమేష్, లక్ష్మీపతి గూడెంతదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఆయిల్‌పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

రైతును రాజును చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయిల్‌పామ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు చల్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్‌పామ్ కర్మాగార నిర్మాణ పనులు, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ లిమిటెడ్ సంబంధించిన స్థల ఆవరణంలో 10 కోట్ల లీటర్ల సామర్థ్యం గల వాటర్ స్టోరేజ్ రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని పంటల కంటే ఆయిల్‌పామ్ పంట లాభదాయకమైందని రైతులు ప్రత్యేక దృష్టిసారించి ముందుకు రావాలన్నారు. వలస ఆంధ్ర పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్లనే తెలంగాణలో ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రాలేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ కావడంతో రైతును రాజుగా చూడాలని ఉద్దేశంతో ఆయిల్ ఫామ్ కర్మాగారాలు ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పత్తి, వడ్లు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ ఎలా కొనుగోలు చేస్తుందో అలాగే ఆయిల్ ఫామ్ పంటలను సైతం కొనుగోలు చేస్తుందని చెప్పారు. నంగునూరు మండలం నర్మెట గ్రామంలో 247 కోట్లతో ఆయిల్ ఫామ్ కర్మాగారం ఏర్పాటు చేయడం ఇక్కడ రైతుల అదృష్టవని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ,వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రత్యేక కృషి మేరకే ఇక్కడ కర్మగారాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల కర్మాగారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందన్నారు. మధ్య దళారుల వ్యవస్థ లేకుండా రైతులకు మంచి లాభదాయకాన్ని ఇచ్చే పంట ఆయిల్ ఫామ్ అని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని రామకృష్ణారెడ్డి తెలిపారు. కంపెనీకి అవసరమయ్యే కరెంటు ఉత్పత్తిని సైతం ట్రాన్స్కో పై ఆధారపడకుండా స్వతగా ఏర్పాటు చేసుకుంటుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ కర్మాగార నిర్మాణంతో ఇక్కడ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కర్మాగార అవసరాల కోసం ప్రభుత్వం 10 కోట్ల లీటర్ల నీటి నిలువ చేసే రిజర్వాయర్ ను నిర్మిస్తుందని తెలిపారు. అట్టి రిజర్వాయర్‌ను ఈరోజు భూమి పూజ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, జడ్పిటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి,బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్,సర్పంచ్ అజీజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య, వేముల వెంకటరెడ్డి,రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, ఆయిల్ ఫెడ్ ఎం.డి సురేందర్ రెడ్డి, హార్టికల్చర్ జిల్లా అధికారి సునీత, ఆయిల్, వ్యవసాయ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

30న జిల్లా కుమ్మర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కుమ్మర్ల సంఘం కమిటీ రద్దు అయిందని, నూతన కమిటీని ఈ నెల 30న ఎన్ను కోవడం జరుగుతుందని, జిల్లాలోని కుమ్మరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కుల పెద్దలు చంద్రం, శ్రీనివాస్, రామచంద్రం, సంపత్, బాబు, చందు, నరసింహులు, సతీష్ కుమార్, ప్రసన్నకుమార్ తెలిపారు. ఇప్పటివరకు ఉన్న జిల్లా అధ్యక్ష పదవి మరియు కమిటీని రద్దుచేసి, నూతన కమిటీ కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మరులందరి సమక్షంలో ఎన్నుకోవడం జరుగుతుందని, ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు సమక్షంలో మళ్లీ నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కుమ్మరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఛలో గాంధీభవన్‌కు తరలిన మండల కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కోహెడ

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు మద్ధతుగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఛలో గాంధీభవన్ కార్యక్రమానికి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనకు పొన్నం ప్రభాకర్ ఎంతగానో కృషి చేశారని ఆయనకు అన్యాయం జరిగితే ఊరుకోమన్నారు. పార్టీలో సమూచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, వరికోలు ఎంపీటీసీ బోయిని నిర్మల జయరాజు, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, యువజన నియోజకవర్గ అధ్యక్షుడు బీనవేని రాకేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్, ప్రధాన కార్యదర్శి మంద దయాకర్, నాయకులు సుధగోని మధూ, నంగునూరి శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండపాక

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని సూచించారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచించడంతో రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పంట పొలాల్లో నీళ్లు లేకుండా చూడాలని అలాగే మురుగునీరు లేకుండా బయటకు పంపించే ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షాలు ఇలాగే కురిస్తే ఎలాంటి మందులు పిచికారి చేయకూడదన్నారు. అలాగే వర్షాలు తగ్గాక మొక్క ఎదుగుదల కోసం 25 కిలోల యూరియా 10 నుంచి 15 కిలోల పొటాష్ వేసుకోవాలన్నారు. అధిక వర్షాలతో గడ్డి జాతి కలుపు ఎక్కువ పెరుగుతుందని దీని నివారణ కోసం క్విజ్జాలో ఫాస్ 400 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ జయంతి

నవతెలంగాణ- గజ్వేల్



సబ్బుబిళ్ల మీద ఆజాద్ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళు లర్పించిన రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా బ్రిటీషర్ల పై ఎగిసిన విప్లవ కెరటం చంద్రశేఖర్ ఆజాద్. జయంతిని పురస్కరించుకుని ఆదివార సబ్బుబిళ్ల మీద ఆజాద్ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులర్పించారు.

దివ్యాంగులకు అండగా సీఎం కేసీఆర్

నవతెలంగాణ- గజ్వేల్



దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి అన్నారు. ఆదివారం గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ 3,016 రూపాయల నుండి 4,016 రూపాయలు పెంచుతూ శనివారం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమని,సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఆదివారం చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాంద్ర నవీన్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, గిరిధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం పాల్గొన్నారు.

రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



నవతెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలు చేయకపోవడంతో పాత అప్పు కడితేనే కొత్త రుణం ఇస్తామంటున్నారని పాత అప్పు కట్టేందుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని బీజేపీ సీనియర్ నాయకులు సర్వుగారి భూపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలన్నారు. ఎలక్షన్స్‌లో రూ.లక్ష రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

కేవీఆర్ పేరుమీద నారు

నవతెలంగాణ-తొగుట



కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అభిమానంతో మండలంలోని పెద్దమాసాన్‌పల్లికి గ్రామానికి చెందిన యువ రైతు తాళ్ల కరుణాకర్ ముదిరాజ్ నారుమడిలో కేవీఆర్ అని రాసి తన అభిమానాన్ని చాటుకున్నారు. నారు మడిలో కొంత భాగంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (కెవిఆర్) ఆంగ్ల అక్షరాలు వచ్చేలా వరి నారు పెంచారు.

యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకోగలం

నవతెలంగాణ-సిద్దిపేట



యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోగలమని యోగ గురువు విశ్వంజీ అన్నారు. సిద్ధ సమాధి యోగ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 15 రోజుల నుండి యోగా శిక్షణ శిబిరం వైశ్యభవనంలో నిర్వహించారు. ఆఖరి రోజున గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చకిలం రవి, యోగా గురువులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడంపై హర్షం



నవతెలంగాణ-గజ్వేల్

హాస్టల్, గురుకుల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండే డైట్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవడంపై దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ హర్షం ప్రకటించారు. కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా హెర్ కటింగ్ చార్జీలు సరిపోవడం లేదన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

మణిపూర్‌లో అల్లర్లు ఆపాలి

- మహిళలపై దారుణాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షించాలి





నవతెలంగాణ-గజ్వేల్

మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని కోరుతూ ప్రజా సంఘాలు ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపాయి. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు బాధ్యత వహిస్తూ దేశ ప్రధాని రాజీనామా చేయాలని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శీను, ఎమ్మార్పీఎస్ పోలీస్ బ్యూరో సభ్యులు మైస రాములు డిమాండ్ చేశారు సీపీఎం, అంబేద్కర్ సంఘం మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ సంఘాల సిఐటియు ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లే కార్డులతో నిరసన తెలిపారు. భరతమాతగా కొలిచే భారత దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలోని మైతి, కుకీస్ గిరిజన తెగల మధ్య ఘర్షణ సృష్టించిందన్నారు. ఆ రాష్ట్రంలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు కోకోలలుగా జరిగాయని, అందుకే ఇంటర్నెట్ తొలగించామని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించడం విచారకరమని అన్నారు. సుప్రీంకోర్టు జడ్జి జోక్యం చేసుకునే వరకు దేశ ప్రధాని మాట్లాడకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రధాని మోడీకి విదేశాలు తప్ప భారతదేశం తగలబడిపోయినా మౌనం వీడడం లేదని విమర్శించారు. దేశంలో మహిళలకు, ఆదివాసులకు, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, దీనికి ప్రధాని మోదీ బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్లో సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలన్నారు. అక్కడ దాడులకు గురైన మహిళలకు, పురుషులకు మెరుగైన వైద్యం అందించాలన్నిరు. కార్యక్రమంలో సీ ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి జిల్లా నాయకులు రంగారెడ్డి, ఐలయ్య, వెంకట చారి స్వామి, మహేందర్ రెడ్డి ,రాజు, మనోజ్ కుమార్ నర్సింలు ,మహేష్ శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా మణిపూర్‌లో హంతకమూకలు యథేచ్ఛగా కుకీ ప్రజలపై హత్యాకాండ, అత్యాచారాలు చేస్తున్నాయని అన్నారు. రెండు నెలలుగా ఆప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం అల్లర్లను నియంత్రించడం కాదని, ఘోర హత్యాకాండను, కుకీ మహిళలపై సాగుతున్న అత్యాచారాలను లోకానికి తెలియకుండా దాచి పెట్టడమే అన్నారు. ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ వాళ్ల శరీరలతో ఆడుకుంటూ హంతకమూక రెచ్చిపోతున్న దృశ్యాలను ప్రపంచానికంతా తెలియచెప్పిన వీడియోను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఫేస్బుక్, ట్విట్టర్ లాంటి సోషల్ మీడియా వేదికలను హెచ్చరించిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారం కోసం దేశంలో హింస, ఘర్షణ, కులం, మతం, ప్రాంతం అంశాలను ప్రోత్సహించి ప్రజల మధ్యల చిచ్చు పెడుతోందన్నారు. ప్రధానమంత్రి, మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నిరుడు స్వామి, బైరం శివకుమార్, దేవేందర్, కొడకండ్ల నర్సింలు నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి స్వర్ణయుగం కేసీఆర్ పరిపాలన

- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి స్వర్ణయుగంగా కేసిఆర్ పరిపాలన కొనసాగుతుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం దివ్యంగులకు ఇచ్చే పెన్షన్ విధానంపై వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. వెయ్యి నుండి రూ. 4016 చేయడం వల్ల దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం మరింత పెరిగిందన్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పిస్తూ డైట్ చార్జీల పెంపుతో సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం వసతి కల్పుతుందన్నారు.ఈ నిర్ణయంతో మరోసారి కేసిఆర్ దళిత,బడుగు, మైనారిటీ పేద విద్యార్థులపట్ల తనకున్న గొప్ప ప్రేమను చాటుకున్నారన్నారు. పేద వర్గాల పిల్లలు భవిష్యత్ లో ఉన్నత విద్యతో తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకునే దిశగా ప్రభుత్వం వారి కలల సాకారనికి అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.ఒకవైపు ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకులాలను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరో వైపు సంక్షేమ హాస్టళ్లలో సైతం మెరుగైన వసతులను కల్పించడంతో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున విద్యా అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. దాని ప్రతిఫలంగా ఇవ్వాళ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేద విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నరని సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దళితబంధు,బీసీ బంధు,మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం లాంటి పథకాల తో దళిత,బడుగు,మైనారిటీ వర్గాల ప్రజలకు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అనేక మౌళిక వసతులను కల్పించడం తో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడమే అన్నారు. తద్వారా సృష్టించబడిన సంపదను పేద ప్రజలకు పంచాలనే దృక్పథంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.తొమ్మిదేళ్ళ చిరు ప్రాయంలోనే తెలంగాణ దేశంలోనే అన్నిరంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందన్నారు.ఈ సమావేశంలో బారాస సీనియర్ నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు,నాయకులు శివకుమార్,ఎడ్లబాబు,నర్సింలు, గాలెంక శ్రీను పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తులు చేసుకున్న యువకులకు ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే లెర్నింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన యువతీ యువకులు 99 శాతం ప్రమాదాలకు గురయ్యారని, లైసెన్స్ పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు తెలంగాణ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్తుందని, అనేక సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందజేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ గ్రీన్ సిటీగా గుర్తించబడ్డ ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో మరోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి- శ్రీధర్ రెడ్డి,ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్,వైస్ ఎంపీపీ తాంద్ర నవీన్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ సుంకరి మల్లేశం,మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కొమురవెల్లి జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప,రైతుబంధు మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత కృష్ణమూర్తి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి,బిఆర్ఎస్ చేర్యాల, కొమురవెల్లి మండలాల అధ్యక్షులు అనంతుల మల్లేశం,గీస బిక్షపతి,కౌన్సిలర్ ఆడెపు నరేందర్,బిఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జ్ శివగారి అంజయ్య, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు కొంగరి గిరిధర్,సూటిపల్లి బుచ్చిరెడ్డి,పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థపై ప్రభుత్వ వైఖరి మారాలి

- తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

సీపీఎస్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుందని, వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి న్యాయం చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శిశు మందిర్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఉద్యమ జాగరణ పేరుతో ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జూలై 18 నుంచి ఆగస్టు 19 వరకు వివిధ దశలలో నిరసన కార్యక్రమాలు చేపడుతుందని, ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలియజేయడం ద్వారా సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శివ, జిల్లా ఉపాధ్యక్షులు బాలకిషన్, కార్యదర్శి స్వామి గౌడ్, రామ్ రెడ్డి, వేణు, కోశాధికారి సురేందర్ రెడ్డి, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, దేవదాస్, చారి, తిరుపతి రెడ్డి, రామాంజనేయులు, వెంకట్ రామ్ రెడ్డి, రాములు, రమణ, శ్రీను, గోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా 2023-24 సంవత్సరానికి అధ్యక్షులుగా అయిత అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కోమండ్ల విక్రంరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా తోట మధుసూదన్ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి సంధిరెడ్డి యాదిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా కెమ్మసారం పోచయ్య , కొండయ్య సహాయ కార్యదర్శులుగా రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, ఆర్థిక సంఘం సభ్యులుగా చిలుకోటి రాంరెడ్డి ,లింగా శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా బొల్లి మల్లేశం, కల్లేపల్లి శ్రీనివాసులు, సుంచు భూమయ్య, కాల్వ చక్రధర్, తాళ్ల శ్రీనివాసులు ఎన్నికైనట్టు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షు, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని మా కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్న సభ్యులకు, నాలుగు సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా నాలుగు సంఘాలతో ఏకమైనటువంటి ఈ సంఘం అత్యద్భుతంగా పనిచేస్తూ, ఈరోజు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ, సేవా పరమైన కార్యక్రమాలు కూడా చేస్తూ, భవిష్యత్తులో ఇంకా మంచిగా పని చేస్తామని అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- దౌల్తాబాద్:

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో మృతి చెందిన కాసుల బాధ నాగమణి మృతి చెందిన విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం రూ.5 వేలు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ అందజేశారు. కార్య క్రమంలో ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, గ్రామ యూత్ అధ్యక్షులు వీరాం స్వామి సంబగా యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సూ రంపల్లి కుమార్, ఎండి షాదుల్లా వీరమ్మ స్వామి, పోతరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పార్టీల వైపు భాస్కర్‌చూపు



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ జాతీయ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. స్థానికంగా పార్టీలో నాయకుల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతో ంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో జరిగే పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని గత రెండు సంవత్సరాలుగా గాడిపల్లి భాస్కర్ పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం లేదు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటన సందర్భంగా అడపాదడపా హాజరవుతున్నప్పటికీ అసంతృప్తిగానే ఉన్నారు. గత వారం పది రోజులుగా కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు గాడి పల్లి భాస్కర్ ను తమ పార్టీలోకి రావాలని సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇస్తున్నట్లు తెలిసింది. బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఒత్తిడి తీసుకొస్తుండగా కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గస్థాయి లో గుర్తింపు ఇస్తామని హామీ ఇస్తున్నారు. రెండు పార్టీల నాయకులు ఇటీవల పక్షం రోజుల్లో ఆయనతో చర్చలు జరిపారు. ఇదిలా ఉండగా గతంలోనే మంత్రి హరీష్ రావు ఒకటి రెండుసార్లు భాస్కర్ ఇంటికి వెళ్లి బుజ్జగించిన సందర్భాలు ఉన్నాయి. పార్టీలో మంచి గుర్తింపు ఇస్తామని అవసరమైతే నామినేటెడ్ పదవి ఇస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇచ్చినప్పటికీ అది అమలు కాకపోవడంతో భాస్కర్ అసంతృప్తితో ఉన్నారు. సిద్దిపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అత్యంత సన్నిహితులుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ఉంటున్న నేపథ్యంలో పార్టీ మార్పుపై బి ఆర్ ఎస్ పార్టీ లో భిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నా యి. భాస్కర్ పార్టీ మారితే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై పార్టీ అధిష్టానం ఒత్తిడి వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చిన్నాచితక పార్టీలు పార్టీ బలోపేతా నికి కృషి జరుగుతుందని భాస్కర్ ను పార్టీలోకి రావాలని కోరుతున్నారు. బిసి కులాల్లో బలమైన రాజకీయ నాయకుల గుర్తింపు ఉందని చెప్పాలి. పార్టీ మారితే నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ క్యాడర్లో ఆలోచన రేకెత్తించినట్లు అవుతు ంది. ఈ విషయంపై మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ తో పార్టీ మార్పుపై ప్రశ్ని ంచగా భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానన్నారు. పార్టీలో సరైన గుర్తింపు లేదని ఆయన ఆవేదన చెందారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు



నవతెలంగాణ-రాయపోల్

సమాజంలో ఉన్నత స్థాయిలో చదువుకుంటేనే గుర్తింపు, విలువ ఉంటుందని, విద్య ప్రాధాన్యత తెలుసుకొని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో ఐఐటీ పూర్తి చేసుకుని జపాన్‌లో ఉద్యోగం సాధించిన కరికే సిద్దార్థను ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ బీమ్ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన కుమారుడు ఇండోర్ ఐఐటీలో విద్యాభ్యాసం పూర్తి చేసి జపాన్ దేశంలో ఉద్యోగం సాధించడం యువతకు ఆదర్శమన్నారు. చదువు ద్వారా సమాజంలో గుర్తింపు పొందగలమన్నారు. కార్యక్రమంలో సిద్దార్థ తల్లి తండ్రులు కరికే భాగ్య లక్ష్మీ-భీమసేన, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంచడంపై హర్షం



నవతెలంగాణ-మిరుదొడ్డి

దివ్యాంగులకు రూ.3016 నుండి రూ.4016లకు పెన్షన్ పెంచడం పట్ల ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దివ్యాంగుడు మొగుళ్ల ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్ పెంచడం చాలా సంతోషకరమన్నారు. దివ్యాంగుల ఉద్యోగాలలో రోస్టర్ పాయింట్ 10 లోపల చేర్చాలని, అన్ని విభాగాలలో దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఎలాంటి పూచీకత్తు లేకుండా దివ్యాంగులకు రూ.10 లక్షల రుణాలను అందజేయాలని కోరారు.

సీఎం కేసీఆర్, హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దివ్యాంగులకు పెన్షన్ పెంచిన సందర్భంగా మండల పరిధిలోని ఇందుప్రియల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు పెరిగిన ధరలకనుకూలంగా రూ.4 వేల పెన్షన్ పెంచడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అన్నా రెడ్డి గారి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాదుల్లా, సూరంపల్లి కుమార్, మాజీ సర్పంచ్ ముత్యాల గౌడ ,వీరమ్మ స్వామి పోతరాజు కిష్టయ్య, భాస్కర్, సర్దార్, కొండల్ రెడ్డి కనకయ్య, రవి, నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వర్షాలకు ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన నిరుపేదలు కూకట్ల నర్సవ్వ, అందే ఎల్లమ్మల ఇండ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయాయి. ఆదివారం బాధితులను బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుల్ను నాగపురి కిరణ్ కుమార్ పరామర్శించి ఇద్దరికీ వేరువేరుగా రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నలుసాని లింగారెడ్డి,యూత్ ప్రెసిడెంట్ నీరటి రమేష్,వార్డ్ మెంబర్స్ కూకట్ల అంజనేయులు, తాళ్లపల్లి ధనుంజనేయ,మాజీ ఉపసర్పంచ్ గవ్వల గణేష్, మాజీ ఎంపీటీసీ బచ్చల శ్రీనివాస్,నాయకులు ఎర్రబచ్చల బాలమల్లు, బచ్చల హరీష్, గంగరబోయిన విష్ణు, ఎర్రబచ్చుల మల్లయ్య, ఉదయ్, వేణు, రాజు, అజయ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

జగదేవపూర్ ఎస్ఐని కలిసిన మేకల కనకయ్య ముదిరాజు



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజు జగదేవపూర్ ఎస్ఐ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన కృష్ణమూర్తిని ఆదివారం కలిసి పూల గూచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జగదేపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజు, కుక్కునూర్ పల్లి తిరుపతి, గ్రానైట్ కంపెనీ ఓనర్ రవి జైన్, పాములపర్తి గ్రామ టిఆర్ఎస్ యువజన అధ్యక్షులు మురళీకృష్ణ ముదిరాజ్, రాంనగర్ గణేష్, లింగారెడ్డి పల్లి గ్రామ ఉపసర్పంచ్ తిగుల్ల బాలకిషన్ ముదిరాజు, భూకల మల్లేష్, రాగుల నర్సింలు ముదిరాజు తదితరులున్నారు.

ఐబీఎం కాంపిటీషన్లో రమేష్



నవతెలంగాణ-సిద్దిపేట

వరల్డ్ రికార్డ్ లెవెల్ మ్యాజిక్ కాంపిటీషన్‌లో సిద్దిపేటకు చెందిన ప్రముఖ మిమిక్రీ, మ్యాజిక్ కళాకారుడు వై.రమేష్ ఐబీఎం లో ఆన్లైన్ ద్వారా పాల్గొని సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 64 కళల్లో మ్యాజిక్ ఒక కళా అని , ప్రతి రెండు నెలలకోసారి ఆన్లైన్లో మ్యాజిక్ లో నిర్వహించే పోటీలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, పోటీలు నిర్వహించడం వల్ల కళ లో దాగి ఉన్న మెలకువలను నేర్చుకోవాడానికి దోహద పడతాయని తెలిపారు. కళలు మరుగున పడకుండా ఉండడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తనకు సర్టిఫికెట్ పొందడానికి సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన గూళ్ల చంద్రయ్యకు చెందిన పాడి గేదె వ్యవసాయ పొలం సమీపంలో ట్రాన్స్ఫార్మర్ వద్ద గడ్డి మేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం జరిగిందని రైతు చంద్రయ్య వాపోయారు. గేదె మృతితో రూ.70 వేలు నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు.

ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోవాలి

నవతెలంగాణ- గజ్వేల్: ప్రతి ఆదివారం ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ ఆరో వార్డు సభ్యులు బబ్బురి రజిత గౌడ్ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు పది నిమిషాలు కేటయించి ఇంటి పరిసరాలు, ఇంటిలో శుభ్రం చేసుకోవాలని మొక్కలు రక్షించుకోవాలని పిలుపునివ్వడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతి ఆదివారం పది నిమిషాల కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని తనతో పాటు వార్డులో అవగాహన కల్పించి ఇంటిలో ఉన్న చిన్న పెద్దల తో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు 10 నిమిషాల కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. తమ వార్డులో ఉన్న చెత్తాచెదాన్ని తొలగించారు.

గజ్వేల్‌లో బీఎస్పీని బలోపేతం చేస్తాం



నవతెలంగాణ- గజ్వేల్

బీఎస్పీని గజ్వేల్ నియోజకవర్గంలో బలోపేతం చేస్తామని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు కర్ణాకర్ అన్నారు. ఆదివారం పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రధాన కార్యదర్శిగా కనుగుల రమణాకర్, కోశాధికారిగా అఖిల్ పాషా నియామకం చేసినట్లు బిఎస్పి గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు గూడూరు కరుణాకర్ తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన బిసి ,మైనారిటీ నాయకులకు పదవి బాధ్యతలు ఇచ్చామన్నారు. గజ్వేల్ లో బి ఆర్ ఎస్ పార్టీ దీటుగా బీఎస్పీ బలోపేతం అవుతుందని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓంప్రకాష్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే వస్తుందని, గజ్వేల్ లో బీసీ ,స్సీ, స్ట్ మైనారిటీ లు చైతన్యం అవుతున్నారని,బి ర స్ ,బి జె పి, పార్టీలకు ఖచ్చితంగా బహుజనులు బుద్ధి చెప్తారని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎల్లం ,కోశాధికారి కరుణాకర్, ,నియోజకవర్గ ఈసీ మెంబెర్ గా నవీన్ , గజ్వేల్ పట్టన అధ్యక్షులు స్వామి , జగదేవపూర్ మండల్ అధ్యక్షులు అశోక్ ,మార్కుక్ మండల్ అధ్యక్షులు బాబు, బీవీఫ్ నాయకులూ జిల్లా కన్వీనర్ శ్రీశైలం, బీవీఫ్ కో కన్వీనర్ నాగరాజ్ ,నియోజకవర్గ బీవీఫ్ నాయకులు అనిల్ ,బిటీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు గణేష్ ,రవీందర్,వంశీ ,అరుణ్ , స్వామి, సునీల్ సెక్టార్, బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

సీసీఎస్ రద్దుకు హైదరాబాద్ తరలిన టీపీటీఎఫ



నవతెలంగాణ- గజ్వేల్

సీపీఎస్ రద్దు కోసం హైదరాబాద్‌లో జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషనో అఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ బృందం బయలు దేరి వెళ్లారు. జోన్ కన్వీనర్ సుంచు నరేందర్, జగదేవపూర్ మండల అధ్యక్షులు, నేతి శంకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు, మర్కుక్ మండల బాధ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎల్లయ్య,దమ్మని మల్లయ్య,ఉపాధ్యాయులు శ్రీనివాస్, మీనయ్య,నాగ స్వామి, నర్సింలు, భజన్ లాల్, లక్ష్మయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ దగ్గర బీఎంఎస్ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.కిష్టయ్య బి.యం.యస్ వ్యవస్థాపకులు శ్రీ.దత్తోపంత్ తెంగ్డీజీకి పూల మాల వేసి నివాళు లర్పించి స్వీట్లు పంచిపెట్టారు. రాణే పరిశ్రమ బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్, నాయకులు యస్ కె.నజీర్, బి.రాములు, వి.యాదగిరి, కె.పరశురాం, యం.దేవయ్య, కె.భాస్కర్, యు.మల్లయ్య, జి.రంగయ్య, యండి ఇమాముద్దీన్ పాల్గొన్నారు.

కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి



నవతెలంగాణ- గజ్వేల్

డైట్ ఛార్జీలకు సంబంధించిన అంశంపై గతంలో మంత్రి హారిష్ రావు సబ్ కమిటీ పంపిన ప్రతిపాదనలు సీఎం కెసిఆర్ ఆమోదించినట్లు బీసీ సేన విద్యార్థి సంఘం నాయకులు కేంద్ర కమిటీ అధ్యక్షులు గోదా అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఛార్జీలు పెంపు అనేది ప్రస్తుతం పెరిగిన ధరలతో పోల్చినప్పుడు కేవలం కంటితుడుపు చర్య మాత్రమే అన్నారు. బీసీ సేన విద్యార్థి సంఘం ప్రస్తుతం పెరిగిన ధరలతో డైట్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. 8 నెలలుగా పెండింగ్ ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. కాస్మోటిక్ ఛార్జీలు బాలురకు నెలకు రూ.500, బాలికలకు రూ.వెయ్యి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాల వసతి గృహాలు విద్యార్థులకు రూ.1500 ఫాకెట్ మనీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లాల్ కమాన్ గడి మైసమ్మకు బోనాలు

- బోనాల పండుగలో రాష్ట్ర మంత్రి హరీశ్

నవతెలంగాణ-సిద్దిపేట

గడి మైసమ్మ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లి అంటూ రాష్ట్ర మంత్రి హరీశ్ రావు అమ్మవారికి మొక్కుకున్నారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఎంతో సంతోషంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటున్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో ఈ కాలం తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, మంచి పంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ప్రతీ యేటా ఆషాడ మాసం పురస్కరిం చుకుని జరిపే బోనాల ఉత్సవాల్లో భాగంగా ప్రప్రద మంగా వైశ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున



ఈ బోనాల ఉత్సవంలో వందలాది మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, వైశ్య నిర్వాహకులు కూర శ్రీను, స్వప్న, నవీన్, శివ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జగదేవ్ పూర్

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరిపల్లి అండమ్మ(65) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందింది. మండల రజక సంఘం మృతురాలి కుటుంబానికి అండగా నిలిచింది. రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు ఆదివారం గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాద్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, కోశాధికారి



రాచకొండ బాల్ నర్సయ్య, నాయకులు రాచమల్ల సీతయ్య, నర్సింలు, పాండు, అక్కరాజు కనకయ్య, రాజయ్య, శ్రీనివాస్, కంచర్ల స్వామి, మహిపాల్, బస్వరాజు ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- రూ.40 వేలు ఆర్థిక సహయమంధజేసిన స్నేహితులు



నవతెలంగాణ-బెజ్జంకి: మండల కేంద్రంలోని ప్రభుత్వోన్నత పాఠశాల 1994-95 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు అదివారం సత్యార్జునా గార్డెన్ యందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యను భోదించిన గురువులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.నలుగురు స్నేహితుల కుటుంబాలకు రూ.40 వేలు ఆర్థిక సహయంగా అందజేశారు.28 ఎండ్లకు సహచర మిత్రులందరం ఒక చోట ఆత్మీయంగా కలుసుకోవడం అనందనీయమని పూర్వ విద్యార్థులు అనందం వ్యక్తం చేశారు.

మల్లన్నను దర్శించుకున్న ఎంపీ బిబీపాటిల్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమరవెల్లి మల్లన్న ను జహీరాబాద్ ఎంపి బి బి పాటిల్ ఆదివారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ వర్గాలు ఘన స్వాగతం పలికాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఓ బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ పాలక మండలి సభ్యులు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.